మంచిమాట

ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం... ఎన్నటికీ శాశ్వతం కావు.


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 154 బుధవారం, 21, 2026 , పేజీలు - 06 వెల : 3/-


### ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి

## పరీక్షల తుది షెడ్యూల్ విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌నే ఫైనల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుం చి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీ క్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్ష జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.

పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా..

**మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్. మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.**
**మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.**
**మార్చి 23వ గణితం. మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.**
**మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్.**
**మార్చి31వ తేదీన సోషల్‌పరీక్ష నిర్వహిస్తారు.**

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

- పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం





**న్యూఢిల్లీ,జనవరి 20 :**భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమ యంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మో దీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశా రు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...






# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- తెలంగాణతో కలిసి పనిచేస్తామన్న యూఏఈ
- రేవంత్‌తో మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భేటీ

**హైదరాబాద్,జనవరి 20 :** భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు మిగతా2లో...



# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

- మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం
- 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి 20 :** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు మిగతా2లో...

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,జనవరి 20 :** కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో మిగతా2లో...

# విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

- ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు




**అమరావతి,జనవరి 20:** విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ (ట్రాక్టర్స్) పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను మిగతా2లో...

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా...

- దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**న్యూఢిల్లీ,జనవరి 20 :** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు మిగతా2లో...

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

- ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం




# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్,జనవరి 20 :** రేష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. మిగతా2లో...

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీని ఓడించేందుకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని, దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటకు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలు ఎందుకు వేగంగా స్పందించడం లేదన్న ప్రశ్నకు ఆయన సాంకేతిక కారణాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే హరీశ్ రావును సిట్ విచారిస్తున్నట్టు తెలిసింది. చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్ రావు అనుచరులను పంజాగుట్ట పోలీసులు గతంలోనే అరెస్ట్ చేశారు. సిట్ కూడా వారి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసినట్టు తెలిసింది. ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్ రావుతో కలిసి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సహా నిందితులైన మాజీ పోలీస్ అధికారుల వాంగ్మూలాలు, టెలికం సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన 618 నంబర్లకు చెందిన ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ ఆధారంగా సిట్ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌ను ఇప్పటికే విచారించింది. వాళ్ల నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు సహా వ్యాపారవేత్తల ఫోన్ ట్యాపింగ్ వివరాలు సేకరించింది.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

### • చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు

### • కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

**కామారెడ్డి,జనవరి 20:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ గొప్ప పార్టీ అని.. అలాంటి పార్టీలో ఉండటం అదృష్టమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్బంధలు ఎదుర్కొని కాంగ్రెస్ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచు లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.



# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

### • ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,జనవరి 20 :**వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ తరపున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్శిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వేరేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు.

# భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

### • కారును ఢీకొన్న కంటెయినర్ • ప్రమాదంలో నలుగురు దుర్మరణం


**నిర్మల్,జనవరి 20:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు- కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజరాం పటేల్, రాజన్న, వికాస్‌గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయానిది చెక్కు అందజేత



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : జనవరి 20 (డిడి9 వార్త న్యూస్)** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల అనుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల అనుసారం గుడిహత్నూర్ మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు అల్లూరి పార్వతి రూ.60000/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించిన నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యువ నాయకులు యండి సద్దాం అందించాటం జరిగింది.

## బీర్కూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**బాన్సువాడ, జనవరి 20(డిడి9 వార్త):** బీర్కూర్ మండల కేంద్రంలో ఈ రోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 28 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 6 మంది పేషెంట్లను మెరుగైన చికిత్స కోసం బోధన్ లయన్స్ హాస్పిటల్?కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి వైద్య సహాయకురాలు తైసీన్ మేడం, లయన్స్ మండల అధ్యక్షులు సితలె రమేష్, జోన్ చైర్మన్ కొట్టురీ సంతోష్ పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న వారు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా అర్చక సంఘం కార్యవర్గ ఎన్నిక



**నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** దేవాదాయ శాఖ నిజామాబాద్-కామారెడ్డి ఉమ్మడి జిల్లాల అర్చక ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వరాలయంలో నిర్వహించిన అర్చకుల సమావేశంలో ఈ ఎంపిక ప్రక్రియ సాగింది. సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎస్?.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా వి.నరసింహచారి, కన్వీనర్?గా కె.రఘునాథ్? ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్?గా కె.సంతోష్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా గణేష్ మహారాజ్, ప్రవీణ్ శర్మను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీ, అర్చక ఉద్యోగుల సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఆలయాలకు చెందిన అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది: ఎంపీ ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జిల్లాలో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమయ్యారని, ప్రజల సమస్యలను గాలికొదిలేశారని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని ఎంపీ మండిపడ్డారు. బాధితులకు నేటికీ నష్టపరిహారం అందలేదని, రేవంత్ రెడ్డి సర్కారు తీరు ఒక చెత్త కాగితంలా మారిందని ఎద్దేవా చేశారు. నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న యూజీడీ పనులపై అధికారుల సమీక్షల్లో ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని, కనీసం జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారమైనా రాబోయే ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నిజామాబాద్ పేరు మార్పు ప్రజల నిర్ణయమే.నిజామాబాద్?ను ఇందూరుగా మార్చాలనేది నగర ప్రజల ఆకాంక్ష అని, ఆ నిర్ణయం ప్రజల చేతుల్లోనే ఉందని అర్వింద్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్?కు బుద్ధి చెబుతారని, ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు కూడా కరువయ్యారని వ్యాఖ్యానించారు. మైనారిటీలు వాస్తవాలను గ్రహించాలని, గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ తమకు ఏం చేసిందో ప్రశ్నించాలని సూచించారు. బీజేపీ మైనారిటీలకు కూడా సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, అవినీతి రహిత పాలన కోసం ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# అరైవ్-అలైవ్ లక్ష్యంతో నూతన హెల్మెట్ నమూనా ఆవిష్కరణ

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత -- మంత్రి సీతక్క










**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త) :** రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా నూతన హెల్మెట్ నమూనాను రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క (దానసరి అనసూయ)ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు మంత్రితో కలిసి హెల్మెట్ నమూనాను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సి ఒదేనని, హెల్మెట్ వాడకం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆవిష్కరించిన నూతన హెల్మెట్ నమూనా అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా, తేలికగా, సౌకర్యవంతంగా రూపొందించబ డిందని మంత్రి పేర్కొన్నారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు రోజువారీ ప్రయాణాల్లో హెల్మెట్ వినియోగించేలా అవగాహన పెంపొంది ంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటోందని, వాటిలో భాగంగానే "అరైవ్ - అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమా నికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు భాగస్వాములై రోడ్డు భద్రత ఉద్యమంగా మార్చాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణా శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన సర్పంచ్ సాయన్న





**బజార్ హత్నూర్, జనవరి, 20(డిడి9వార్త న్యూస్):-** బోథ్ ఎమ్మెల్యే అనిల్ బజార్ హత్నూర్ పర్యటన అనివార్యం కారణాలతో మంగళవారం రోజు రద్దు అయినది. తాను రాకున్నా అభివృద్ధి పనుల(సీసీ రోడ్డు భూమి పూజ)కొన సాగించాలని తెలిపారు. ఈ మేరకు బజార్ హత్నూర్ సర్పంచ్ సాయన్న,ఉప సర్పంచ్ కొంగర్ల శారద రాజన్న లు పూలజీ బాబా కాలనీలోరూపాయలు 15లక్షల సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. జవహర్ నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను ఆరంభం చేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ పాక్స్ డైరెక్టర్ చట్లవినీల్,రాజు , రాజన్న, వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ యువజన సంఘం అధ్యక్షులు దుబ్బుల చంద్ర శేకర్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం -- ప్రతి సర్పంచ్ బాధ్యతగా పనిచేయాలి : మంత్రి సీతక్క

- గ్రామాలకు సేవ చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలి : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్












**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త) :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశా లలో నూతన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్ర మంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని పేర్కొన్న మంత్రి, ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని స్పష్టం చేశారు.త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ పారదర్శక పాలన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమర్థవంతమైన సేవలతో జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీలు మౌలిక సదుపాయాల కల్పనలో కీలకమైనవని పేర్కొంటూ, పరిశుభ్రత, త్రాగునీరు, పచ్చదనం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అమలు చేయాలని, గ్రామాల్లో చేపట్టే ప్రతి పని నాణ్యతతో, పారదర్శకంగా జరగాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నూతన సర్పంచులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం

**- మానవ హక్కుల సహాయ సంఘం ఐదవ వార్షిక వారోత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎం.ఎ. సలీం**







**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త) :** కామారెడ్డి జిల్లాలోని మానవ హక్కుల సహాయ సంఘం కార్యాలయంలో సంఘం ఐదవ వార్షిక వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎం.ఎ. సలీం కేక్ కట్ చేసి వార్షిక వేడుకలను ప్రారంభించి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల సహాయ సంఘం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజలకు న్యాయం అందేలా, హక్కులపై అవగాహన కల్పించడంలో సంఘ సభ్యులు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు సిర్నపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి. భాస్కర్, జిల్లా వక్త శ్రీనివాసరావు, మొహమ్మద్ జావిద్, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు దండుకుల లింగమయ్య, జాకీర్ హుస్సేన్, సట్లజమున తదితరులు పాల్గొని సంఘానికి శుభాకాంక్షలు తెలిపారు. వార్షిక వారోత్సవాలు ఉత్సాహంగా, ఐక్యతతో నిర్వహించబడగా, సంఘ భవిష్యత్ కార్యాచరణపై చర్చలు కూడా జరిగాయి.

# జిల్లా విద్యార్థినులకు ఇస్రో -- శ్రీహరికోట పర్యటన అవకాశం

**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త) :** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహంతో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపిక చేసి, నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటనకు ఈ నెల 28వ తేదీన పంపించనున్నారు. ఈ పర్యటనకు విద్యార్థులతో పాటు 30 మంది ఉపాధ్యాయులు కూడా హాజరవుతారు. విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు అవసరమైన రవాణా, భోజన వసతులు పూర్తిగా ఉచితంగా కల్పించబడుతున్నాయి. ఈ నెల 29వ తేదీన ‌ఇస్రోలోని లాంచింగ్ ప్యాడ్?తో పాటు ఇతర విభాగాలను సందర్శించి, 30వ తేదీన తిరిగి కామారెడ్డికి చేరుకుంటారు. ఈ పర్యటనకు అవకాశం కల్పించిన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ గారికి జిల్లా విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటనకు జిల్లా సైన్స్ అధికారి శ్రీయం సిద్ధిరాం రెడ్డి బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గౌరవ జిల్లా కలెక్టర్ కి జిల్లా విద్యాశాఖ తరపున కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ

**- కామారెడ్డి నడిబొడ్డున ఇందిరమ్మ విగ్రహం**

**-- కాంగ్రెస్ శక్తికి ప్రతీక**













**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త):** కామారెడ్డి పట్టణ నడిబొడ్డున, రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇన్?చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, పేదల పెన్నిధి ఇందిరమ్మ అని కొనియాడారు. ఇందిరా గాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, "కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట. ఇక్కడ ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు కావడం గర్వకారణం" అని అన్నారు. గరీబీ హటావో -- దేశ్ కో బచావో నినాదంతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకురాలు ఇందిరమ్మ అని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని ప్రశంసించారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్?చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ఆద్యురాలు ఇందిరా గాంధీ అని పేర్కొన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకురాలు ఆమె అని అన్నారు. నేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని తెలిపారు. ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని, ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సిద్ధాంతమే ఇందిరమ్మ మార్గం అని అన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కామారెడ్డి గడ్డపై ఏర్పాటు చేసిన ఇందిరమ్మ విగ్రహం సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఆనాడు ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకమే నేటి అనేక సంక్షేమ పథకాలకు పునాదిగా నిలిచిందని గుర్తు చేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ ఒక వ్యక్తి కాదు -- ఒక గొప్ప శక్తి అని అభివర్ణించారు. ఆమె దూరదృష్టి వల్లే దేశం ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించిందని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ పథకాల ముద్ర కనిపిస్తుందని, ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీరశైవ గురువులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** జుక్కల్ నియోజకవర్గ బీఆర్?ఎస్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వీరశైవ జంగమ సమాజ గురువులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. బిచ్కుందకు చెందిన శ్రీ సద్గురు బండయ్యప్ప స్వామి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 షఠస్థల బ్రహ్మ సద్గురు సోమలింగ శివాచార్య స్వామీజీని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బోధన్?లో జంగమ లింగాయత సమాజ నాయకులు మంగళవారం అత్యవసర మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ నాయకులు మాట్లాడుతూ... స్వామీజీలు ఏ ఒక్క కులానికో, వర్గానికో పరిమితం కాదని, వారు సమాజమంతటికీ మార్గదర్శకులని స్పష్టం చేశారు. కులమతాలకు అతీతంగా భక్తులు స్వామీజీల ఆశీస్సులు పొందుతారు. రాజకీయ నాయకులు కూడా ధర్మబోధ కోసం వారి వద్దకు వస్తుంటారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కూడా తెలంగాణ భవన్?లో వీరశైవ గురువులను సన్మానించి పూజించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత ఆ నిరాశతో స్వామీజీలపై విమర్శలు చేయడం దురదృష్టకరమని నాయకులు మండిపడ్డారు. గతంలో అదే స్వామీజీల వద్ద సలహాలు తీసుకున్న వ్యక్తి, ఇప్పుడు విమర్శలకు దిగడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వెంటనే స్వామీజీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో బీఆర్?ఎస్ అధిష్టానం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎంబీసీ అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు గణాచారి శివకుమార్, బోధన్ పట్టణ అధ్యక్షులు నర్సింగ్ అప్ప, లక్ష్మణరావు పటేల్, పొడయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ : ఐదుగురికి జైలు

**నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెడుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన 16 మంది మంగళవారం కోర్టు ముందు హాజరయ్యారు. వీరిలో ఐదుగురికి వారం రోజుల జైలు శిక్ష పడగా, మరో 11 మందికి భారీ జరిమానా విధించారు.




ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ పి. ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టుబడిన వారికి తొలుత కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబాలు ఎదుర్కొనే వేదనను వివరించారు. అనంతరం నిందితులను సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ఎదుట ప్రవేశపెట్టగా.. కోర్టు కీలక తీర్పునిచ్చింది. నేరం తీవ్రతను బట్టి కింది ఐదుగురికి 7 రోజుల జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 11 మందికి ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 1,10,000 జరిమానా విధించారు. మద్యం తాగి వాహనం నడిపితే కేవలం జరిమానాతో సరిపెట్టమని, జైలు శిక్షలు కూడా ఉంటాయని ఏసీపీ మస్తాన్ అలీ హెచ్చరించారు. మద్యం మత్తులో జరిగే ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాన్ని నివారించేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# కొత్త మహిళా సర్పంచులకు సహా జ్యోతి మండల సమాఖ్య సన్మానం.





**బజార్ హత్నూర్, జనవరి, 20(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ మండలంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచ్లకు బజార్ హత్నూర్ సహజ్యోతి మండల సమైఖ్యసంఘం తరపునమంగళవారం రోజు ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బజార్హత్నూర్ వెలుగు ఏపీఎం జి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల నుంచి చైతన్యం పొంది పురుషులతో సమానంగా రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా నిలబడుతున్నందుకు ఆనందంగాఉందని ఆయన హర్షం వ్యక్తశీ చేశారు. ఈ కార్యక్రమం లోమహిళా సమాఖ్య అధ్యక్షురాలు పి.గంగ సాగర,కార్యదర్శి కనక సరోజా, ఏపీఎం జి.వెంకటరెడ్డి,స్వేప్ బ్లాక్ ఏపీఎం పీ.గణేష్,సీసీలు, వి.ఓ లీడర్స్,వి.ఓ.ఏ లు,స్వేప్ సి.ఆర్.పి లుతదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో చలిమంట ప్రమాదరౌ కూలీ మృతి

**బాన్సువాడ, జనవరి 20(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలో జరిగిన చలిమంట ప్రమాదంలో ఓ కూలీ తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఎం.డి. సాహెబ్ అలీ (41) జీవనోపాధి కోసం బాన్సువాడలోని ఇస్లాంపూర్ కాలనీలో కిరాయికి నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. గత నెల 15వ తేదీన బాన్సువాడ వారాంతపు సంతలో రాత్రి వరకు చేపలు కట్ చేసే పనులు చేసి ఇంటికి చేరుకుని భోజనం చేశాడు. శుక్రవారంరోజు అర్ధరాత్రి సుమారు 1 గంటల సమయంలో ఇంటి బయట ఉన్న పొయ్యి వద్ద చలిమంట కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు అతని బట్టలకు మంటలు అంటుకున్నాయి. దీంతో శరీరంలోని పలు భాగాలకు తీవ్ర కాలిన గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని నిజామాబాద్ జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 6:51 గంటల సమయంలో సాహెబ్ అలీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.



# బషీరబాద్ ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ వితరణ



**నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** కమ్మర్ పల్లి మండలం బషీరబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిజిటల్ పాఠాలు అందించాలనే లక్ష్యంతో శ్రీ ప్రతిభ కేబుల్ అధినేత శ్రీకంఠం గొప్ప మనసు చాటుకున్నారు. పాఠశాల కోరిక మేరకు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం 53 ఇంచుల భారీ ఎల్?ఈడీ టీవీని ఆయన బహుకరించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల పాలక వర్గం మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నేటి కాలంలో డిజిటల్ విద్య ఎంతో అవసరమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. అడగగానే స్పందించి భారీ టీవీని అందజేసిన శ్రీకంఠం గారికి పాఠశాల తరపున, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జమున మహేష్, ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, రాధాకిషన్, అమ్మ పాఠశాల చైర్మన్ గంగామణి, వార్డు సభ్యులు అంకడి శేఖర్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లిలో అగ్నిప్రమాదం : పూరిగుడిసె దగ్ధం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల పరిధిలోని కుర్నాపల్లి గ్రామంలో మంగళవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక నిరుపేద కుటుంబం సర్వస్వం కోల్పోయి వీధిన పడింది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకట నర్సయ్య తన కుటుంబంతో కలిసి పని మీద ఊరెళ్లారు. వారు ఇంట్లో లేని సమయంలో ప్రమాదవశాత్తు పూరిగుడిసెకు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే మంటలు గుడిసె అంతటా వ్యాపించాయి. ఊరి నుంచి తిరిగి వస్తున్న నర్సయ్యకు గ్రామస్థులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన హుటాహుటిన ఇంటికి చేరుకునే సరికి గుడిసె పూర్తిగా కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని బియ్యం, బట్టలు, నిత్యావసర వస్తువులతో పాటు దాచుకున్న రూ. 10 వేల నగదు, 10 గ్రాముల బంగారం అగ్నికి ఆహుతయ్యాయని బాధితుడు కన్నీరుమున్నీరయ్యారు. రెక్కాడితే గానీ డొక్కాడని తమను అగ్నిప్రమాదం కోలుకోలేని దెబ్బ తీసిందని, కట్టుబట్టలతో మిగిలామని నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నారు.

## పురాతన ఆలయాలకు పునర్వైభవం తీసుకొద్దాం

**- సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ పిలుపు.**

**బజార్ హత్నూర్, జనవరి, 20(డిడి9వార్త న్యూస్):-**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చుట్టు పక్కల ఎంతో మహిమాన్వితమైన,పురాతణమైన,చారిత్రాత్మకమైన,అందమైనవిగా శిల్పులచేత చెక్కబడిన శిల్ప కళ కలిగిన ఆలయాలు కలవు. ఉదా :- సిరిచేల్మా రెండు నందులు గల మహదేవుడు వెలసిన మల్లిఖార్జున స్వామి,శాంతాపూర్రామాలయం,ఇచ్చోడలోని గోశాలలో గల రామ లక్ష్మనులపురాతనఆలయం,బూరుగుపల్లె, బాబాపూర్, కదిలి, అర్లి వద్ద సిద్దేశ్వర్,బ్రహ్మేశ్వర్,భరంపూర్ వెంకటేశ్వర్లు, కోసాయిహన్మాండ్లు,పెండలవాడ ఆంజనేయులు,జైనథ్ నారాయణ స్వామి, ధర్మాబాద్ దగ్గర లో గల సంగమేశ్వర్, ధర్మాబాద్ దగ్గర యవుతి లోని శివాలయం... మన సంస్కృతి, ఆచార, సాంప్రాధాయాలను ప్రతిబింబింప చేసే ఆలయాలు ఇలా ఎన్నెన్నో.నెలవై ఉన్నవి. కానీ... కొన్ని ఆలయాలు శిథిలావస్థలో,కనీససౌకర్యాలు లేకుండా ఉన్నాయి.వీటిని అభివృద్ధి దిశలోకి తీసుకొనివెల్దామని సామాజిక కార్యకర్తజక్కుల వెంకటేష్ మంగళవారం రోజు పత్రికలకు ఒక ప్రకటనను విడుదల చేస్తూ ఆయన అభిప్రాయం వెల్లడించారు. ఆలయాలు... మన పూర్వికులు మనకు భక్తి జ్ఞానాలకు సంబంధించిన ఆస్తిఅని,మన ఉనికి,మనఆస్థిత్వం,అభివృద్ధి. ఎన్నో సమస్యలకు పరిష్కారంలు చూయించే కేంద్ర బిందువులన్నారు.ఇటీవల నూతనంగా ఎన్నో ఆలయాలు నిర్మిస్తున్నారు. మంచిదే, అయిన మన పూర్వికులచే నిర్మించిన కట్టడాలు విస్మరించలేము కదా!ఒక్కొక్క ఆలయ చరిత్ర చూస్తే... కొన్ని వందల సంవత్సరాలు. 1200,1500,1600 ఇలా వందల సంవత్సరాలు మాత్రమే కాదు.వేల ఏళ్ళుకూడా ఉన్నవి.భగవాన్ శ్రీ పరుశురాముల వారిచే, బ్రహ్మ దేవుల వారిచే ప్రతిష్టింపబడిన దేవతామూర్తులు. వ్యాసులు, సప్త ఋషులు నడ యాడిన పుణ్య భూమి మనది.ఎన్నో ప్రత్యేకతలు గలవి. నదుల తీరానా నెలవై ఉన్నవి.ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి చేయకుండా వదిలేద్దామామన చే ఏమీ కాదా ఏమీ చేయలేమా..అనే ప్రశ్నలు తలెత్తకుండా ఆలోచిద్దాం... ప్రయత్నిద్దాము... తొలి డుగు మనమే వేద్దామన్నారు. ఒకరోజు ఒక ఆలయమును దర్శిద్దామా? ఆ చుట్టూ పక్కల గ్రామస్థులతోమాట్లాడుదామా?మీడియా ఌ సోషల్ మీడియాల ద్వారా ప్రచారంకల్పిద్దామా? ఇది ఒక దీక్షగానో,ఒక వ్రతమనుకొని సంకల్పంతో జనాలకు ఉపయోగపడే దేవాలయంల స్థితి మనం ఆలోచించినప్పుడు తప్పకుండా భగవంతుడు మన బాగోగులు చూస్తాడని, సహాయం చేస్తాడని అని ఆయన అభిప్రాయం తెలిపారు.ఆలయం అభివృద్ధి ఐతే... సమాజం, ఆ ఊరు అభివృద్ధి అవుతుంది. క్రమశిక్షణ కల్గుతుంది.ఈ సందేశం సోషల్ మీడియాలో మీడియా ద్వారా బంధువులు, మిత్రులకు అందరికి మన బాధ్యత గా తెల్పి ముందుకు రావాలని కోరారు.ం

# గురుకులంలో వేధింపుల పర్వంపై విచారణ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల శివారులోని గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులపై ఉపాధ్యాయురాలు వేధింపుల ఆరోపణల నేపథ్యంలో మంగళవారం విచారణ కమిటీ రంగంలోకి దిగింది. ప్రత్యేక విచారణాధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం పాఠశాలలో సుదీర్ఘంగా విచారణ చేపట్టింది. బాధితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో లోతైన విచారణ జరిపారు. సదరు పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులను వేధింపులకు గురిచేస్తున్నాడనే విషయం బయటకు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. మంగళవారం పాఠశాలకు చేరుకున్న విచారణాధికారి వేణుగోపాల్, విద్యార్థినులతో విడివిడిగా మాట్లాడి వివరాలను సేకరించారు. పాఠశాల వాతావరణం, తోటి ఉపాధ్యాయుల ప్రవర్తనపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విచారణలో తేలిన అంశాల ఆధారంగా నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందజేస్తామని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి : ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి













**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందడంలో ఎక్కడా అవినీతికి తావుండకూడదని, అణా పైసా తీసుకోకుండా పథకాలను ప్రజలకు అందిస్తున్నామని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాలూర మండలం సాలంపాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో ఒక్కరికి కూడా కొత్తగా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని, అది గత ప్రభుత్వ పాలనా వైఫల్యమేనని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు రాజీ పడకూడదని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూసివేతతో ఇబ్బందులు పడుతున్న రైతులు, సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఫామ్ ఆయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసి లాభాలు పొందాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సర్పంచ్ కోరిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ శీలం నర్మదా సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నగేష్ రెడ్డి, నాగేశ్వరరావు, ఎంపిడివో శ్రీనివాస్, తహసిల్దార్ శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు సురక్షితం : రూరల్ సీఐ విజయ్ బాబు








**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు సాలూర మండలం హున్స జంక్షన్ వద్ద మంగళవారం అరైవ్? అలైవ్? రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన బ్లాక్ స్పాట్స్ డేలో భాగంగా పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ విజయ్ బాబు మాట్లాడుతూ... రహదారి భద్రతా నియమావళిని పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానికులకు, ప్రయాణికులకు ప్రమాద కారణాలపై అవగాహన కల్పిస్తున్నాం. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంతో వెళ్లడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. మరణాల రేటును తగ్గించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం : ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి







**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరి సుదర్శన్?రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాల సిస్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డయాలసిస్ కేంద్రం పైఅంతస్తులో ఉండటం వల్ల వృద్ధులు, రోగులు పడుతున్న ఇబ్బందులను గమ నించి, దానిని కింది అంతస్తుకు మార్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 40 మంది రోగులకు వారానికి రెండుసార్లు డయాలసిస్ సేవలు అందుతున్నాయని, ఎక్కడా వైద్యుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో 85 శాతం ప్రసూతి సేవలు ఇక్కడే జరగడం శుభపరిణామమని, భవిష్యత్తులో మరిన్ని యంత్రాలు, సిబ్బందిని సమకూర్చి సేవలను విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, ఆర్ఎంఓ రహీం, ప్రజాప్రతినిధులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండలంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ





**ఎల్లారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త):** ఎల్లారెడ్డి మండలంలో స్వయం సహాయక సంఘాలు మరియు నాన్-హాం+ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో శ్రీ పార్థ సింహ రెడ్డి హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఇందిర మహిళ శక్తి సంబురాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.
ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వావలంబన సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్, మెప్మా సిబ్బంది, రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ అభివృద్ధికి సమర్థ నాయకులే కీలకం : ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి







**బాన్సువాడ, జనవరి 20(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలోని 15వ మరియు 16వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా వార్డుల్లో నివసిస్తున్న ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రజల నుంచి సూచనలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సమర్థవంతమైన, బాధ్యత గల నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పుడే పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో బాన్సువాడ పట్టణం గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన అనంతరం సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ప్రజల సమస్యలపై స్పందించే నాయకులను ఎన్నుకుంటే రాష్ట్రంలోనే బాన్సువాడ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచన్‌పల్లి సబ్‌స్టేషన్ పనులు ముమ్మరం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ప్రాంత వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ చేపట్టిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. మంగళవారం ఈ నిర్మాణ పనుల్లో అత్యంత కీలకమైన స్విచ్?యార్డ్ మార్కింగ్ ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) కొమ్మిరెడ్డి స్వామి ఈ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. బోధన్ టౌన్-1 పరిధిలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం, పాత లైన్లపై భారం పడుతుండటంతో వినియోగదారులు తరచూ లో-ఓల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీనిని గమనించిన అధికారులు ఆచన్?పల్లి వద్ద కొత్త సబ్?స్టేషన్?ను మంజూరు చేశారు. మంగళవారం మార్కింగ్ పనులు పూర్తి కావడంతో తదుపరి నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి మాట్లాడుతూ.. పెరుగుతున్న డిమాండ్?కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. సివిల్ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని, త్వరలోనే ఈ సబ్?స్టేషన్?ను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ సబ్?స్టేషన్ ద్వారా ఆచన్?పల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో భక్తిప్రపత్తులు పల్లకిలో అమ్మవారి వైభవం







**నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో మంగళవారం ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. శుక్రవార దేవి వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని పల్లకిలో ఉంచి గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారి శోభాయాత్రను ఆలయం వరకు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో సుమారు 265 మంది మాలధారులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. గ్రామంలోని మహిళలు అడుగడుగునా హారతులు పడుతూ అమ్మవారికి ఘనంగా నీరాజనాలు అర్పించారు. బోయి సంఘం సభ్యులు పల్లకి సేవను అత్యంత భక్తిశ్ర ఒద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపంతులు శ్రీనివాస్, సర్పంచ్ జమున మహేష్, ఉప సర్పంచ్ చిలివేరి భూమేష్, ఎనచవతీతీచరచవతీతీచ సాగర్, వీడీసీ అధ్యక్షులు శివనంద్, సెక్రటరీ హరీష్, సదర్ గంగారాం, ఉప సదర్ లింగన్న పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు రాజు, రమేష్, శేఖర్ మరియు ప్రజాప్రతినిధులు ఎస్వీఎస్ గంగారెడ్డి, నర్రా మోహన్, ముకేశ్, నర్రా ముత్తేన్న తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# హింద్ కీ చాదర్ గురు తేగ్ బహదూర్ జీ స్మారకానికి నాందేడ్‌లో ఘన కార్యక్రమం

**- జనవరి 24, 25 తేదీలలో మోడీ మైదానంలో ప్రత్యేక వేడుకలు -- పొరుగు రాష్ట్రాల ప్రజలకు ఆహ్వానం**

**కామారెడ్డి, జనవరి 20(డిడి9 వార్త):**
సిక్కు మత గురువు, "హింద్ కీ చాదర్"గా ప్రసిద్ధిగాంచిన శ్రీ గురు తేగ్ బహదూర్ జీ వారి మహనీయ త్యాగం, మానవతా విలువలు మరియు దేశ ఐక్యత పట్ల చేసిన సేవలను స్మరించుకుంటూ మహారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాందేడ్ జిల్లాలో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం జనవరి 24 మరియు 25, 2026 తేదీలలో కౌతా, నాందేడ్?లోని మోడీ మైదానంలో ఘనంగా జరగనుంది. సామాజిక, సాంస్కృతిక, విద్యా మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం మరియు సద్భావనను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా పరిపాలన వెల్లడించింది. ఈ సందర్భంగా తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పొరుగు జిల్లాలు అయిన నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, బీదర్, గుల్బర్గా జిల్లాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు మరియు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నాందేడ్ జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. గురు తేగ్ బహదూర్ జీ వారు మత స్వేచ్ఛ, మానవ హక్కులు మరియు దేశ సమగ్రత కోసం చేసిన త్యాగం దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్న జిల్లా పరిపాలన, ఈ స్మారక కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా యువతతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయన బోధనలను తెలుసుకుని స్ఫూర్తి పొందే అవకాశం కలుగుతుందని తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా దేశ ఐక్యత, సామరస్యం మరియు మానవతా విలువలపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని జిల్లా యంత్రాంగం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాహుల్ కర్డిలే (ఐ.ఏ.ఎస్.) ప్రకటన విడుదల చేశారు.

# ప్రజల ముంగిటకే విద్యుత్ సేవలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
ప్రజల సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో తెలంగాణ విద్యుత్ శాఖ చేపట్టిన ప్రజాబాట కార్యక్రమం బోధన్?లో ఉత్సాహంగా సాగింది. మంగళవారం బోధన్ టౌన్-1 (1 జోన్) పరిధిలోని రాకాసిపేటలో విద్యుత్ అధికారులు పర్యటించారు. ఏడీఈ కే. నగేష్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడీఈ నగేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారులు స్వీయ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగంలో నాణ్యమైన ఐఎసచవతీతీచ ముద్ర ఉన్న పరికరాలనే వాడాలని సూచించారు. విద్యుత్ లైన్ల వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, లూజ్ వైర్ల సమస్యలను గుర్తించి తక్షణమే సరిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ ఉపకరణాలకు ప్రాపర్ ఎర్తింగ్ మరియు సర్క్యూట్ బ్రేకర్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించు కోవచ్చని వివరించారు. విద్యుత్ సరఫ రాలో ఏవైనా అంతరాయాలు కలిగినా, లైన్లలో ఇబ్బందులు ఉన్నా వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్?కు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతుల వ్యవసాయ మోటార్ల కనెక్షన్లను, ట్రాన్స్‌ఫార్మర్ల స్థితిగతులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్? ఇంజనీర్ సంతోష్, ఫోర్?మెన్ పెంటయ్య చారి, నర్సింలు, లైన్ ఇన్స్పెక్టర్లు జనార్ధన్, రాజేంద్ర, రమేష్, లైన్?మాన్?లు మరియు అసిస్టెంట్ లైన్?మాన్?లతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చేనేత కార్మికుల సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్తాం



**: సిరిసిల్ల** పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందిస్తామని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ తెలిపారు. సిరిసిల్లకు వస్తున్న మంత్రిని కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతామని, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి వినతి పత్రం అందిస్తామని వారు వెల్లడించారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముశం రమేష్, కోడం రమణ మాట్లాడుతూ.. సిరిసిల్లలో నెలకున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ.. చేనేత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తిచేసి కార్మికులకు అందించాలి. త్రిఫ్ట్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి. ఇందిరమ్మ చీరలకు సంబంధించి 10% యారన్ సబ్సిడీ పవర్లూమ్ కార్మికులతో పాటు అనుబంధ రంగాల కార్మికులందరికీ అందించాలి. టెక్స్?టైల్ పార్క్?లో విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలి. ఎనచవతీతీచసి సర్టిఫికెట్లు ఇవ్వాలి మౌలిక సదుపాయాలు కల్పించాలి టెక్స్?టైల్ పార్క్ అభివృద్ధికి చేయూత అందించి మూతబడ్డ పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలి. సిరిసిల్లలోని పవర్లూమ్ పరిశ్రమ కు విధించిన విధించిన అదనపు విద్యుత్ చార్జీలు 40 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ వస్త్రాలను ఉత్పత్తి చేసిన వస్త్రాల బకాయి బిల్లులను వెంటనే అందించాలి. 2023 బతుకమ్మ చీరలకు సంబంధించి ఇతర రాష్ట్రాల కార్మికులకు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను వెంటనే అందించాలి' అని పవర్లూమ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ డిమాండ్ చేశారు.

# లక్ష్యం ఉంటేనే విజయం సొంతం: బాసర ట్రిపుల్ ఐటీ డీన్ విఠల్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 20(డీడీ9 వార్త) :**
విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలి. అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని బాసర ఆర్జీయూకేటీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్. విఠల్ పేర్కొన్నారు. మంగళవారం సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎక్స్?పర్ట్ టాక్ - కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ విఠల్ తో పాటు సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. డాక్టర్ విఠల్ ప్రొజెక్టర్ ద్వారా విన్నర్స్ ఫిలాసఫీ గురించి వివరిస్తూ.. విజేతలకు ఉండాల్సిన లక్షణాలను కులంకుషంగా చర్చించారు. చదువుకోవడానికి పేదరికం అడ్డుకాదని, ఐఐటీ, ఎనచవతీతీచటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సరైన ప్రణాళికతో చదివితే ఏదైనా సాధ్యమేనని భరోసా ఇచ్చారు. సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు (నిర్దిష్టత, సాధించదగినది, సమయం) సూత్రాన్ని పాటించాలని తెలిపారు. సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏకాగ్రతను ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై ఫోన్ కృత్యం ద్వారా ఆసక్తికరంగా వివరించారు. లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అనవసర విషయాలకు దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులను గౌరవించాలి: ఎంఈఓ రాజీ మంజూష పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ రాజీ మంజూష మాట్లాడుతూ.. నిపుణులు చెప్పిన సూచనలను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. విజయ్ కుమార్, శోభారాణి, జ్యోత్స్న, సాయిలు, సంతోష్ యాదవ్, రాజ్ కుమార్, సుధారాణి, విజయలక్ష్మి, విఠల్ కాంబ్లే, అబ్బయ్య, లక్ష్మి, వనజ, స్వర్ణ, మేడి రవి, అక్షయ్ కుమార్ జాదవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

